HICON SERIES

CLASS 3 TELUGU

# తల్లీ! భారతి!

## LESSON 1






CLICK HERE TO ACTIVATE

LESSON 1

# 1 తల్లీ ! భారతి !

**- దాశరథి కృష్ణమాచార్యులు**



పల్లవి : తల్లీ భారతి వందనం
నీ ఇల్లే మా నందనం
మేమంతా నీ పిల్లలం
నీ చల్లని ఒడిలో మల్లెలం

చరణం 1. తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదమమ్మా !
చదువులు బాగా చదివెదమమ్మా!
జాతి గౌరవం పెంచెదమమ్మా! ॥ తల్లీ॥

చరణం 2. కులమత భేదం మరచెదము
కలతలు మాని మెలగెదము
మానవులంతా సమానులంటూ
మమతను సమతను పంచెదము ॥ తల్లీ ॥



చరణం 3. తెలుగు జాతికీ అభ్యుదయం
నవభారతికే నవోదయం
భావిపౌరులం మనం మనం
భారత జనులకు జయం జయం ॥ తల్లీ ॥

## సారాంశం:

ఓ భారతమాతా ! నీకు నమస్కారాలు. నీ ఇల్లే మా తోట. మేమంతా నీ పిల్లలం. నీ చల్లని ఒడిలో వికసించిన పువ్వులం.

అమ్మా నాన్నలను, ఉపాధ్యాయులను ఎల్లప్పుడూ మేము గౌరవిస్తాం. బాగా చదువుకొని భారతదేశ గొప్పదనాన్ని చాటి చెబుతాం.

కులమత భేదాలు మరచిపోయి, కలిసిమెలసి ఉంటాం. మనుషులంతా ఒక్కటే అంటూ మానవత్వాన్ని పంచుతాం.

తెలుగు వారు అభివృద్ధి చెందాలి. ఆ అభివృద్ధి మన దేశానికి కొత్తపండుగలను తెస్తుంది. మనమంతా భావిపౌరులం.(భవిష్యత్తు పౌరులు పిల్లలే. ఆ పిల్లలు భారతీయులకు జయం కలగాలని కోరుకుంటున్నారు.)

# అభ్యాసం

## I. అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| భారతి | = | భరతమాత | మమత | = | మమకారం |
| వందనం | = | నమస్కారం | సమత | = | సమానత్వం |
| నందనం | = | ఉద్యానవనం, తోట | అభ్యుదయం | = | అభివృద్ధి |
| గురువులు | = | ఉపాధ్యాయులు | భావి | = | భవిష్యత్తు (రాబోయే) |
| ఎల్లవేళలా | = | అన్ని సమయాలలో | జయం | = | గెలుపు |
| కొలిచెదం | = | పూజించెదం | నవ | = | కొత్త |
| కలతలు | = | చీకాకులు | | | |

## II. పదజాలం

**(అ) ఈ క్రింది వాక్యాలలోని గీత గీసిన మాటలకు అర్థాలను గుర్తించండి.**

1. గురువుగారికి వందనం చేశాం. ( )

   ఎ) నమస్కారం  బి) వంద  సి) కరచాలనం

2. దేశ అభ్యుదయం కోసం మన ప్రభుత్వం కృషిచేస్తున్నది. ( )

   ఎ) ఇబ్బంది  బి) అభివృద్ధి  సి) నాశనం

3. పిల్లలు ఎల్లవేళలా చదువు పట్ల ధ్యాస కలిగి ఉండాలి. ( )

   ఎ) పగలు  బి) రాత్రి  సి) ఎల్లప్పుడూ

4.. ఉగాది రోజు తెలుగువారి నవ సంవత్సరం మొదలౌతుంది. ( )

   ఎ) కొత్త  బి) పాత  సి) పడవ

5. జయం పొందాలంటే గట్టి ప్రయత్నం చేయాలి. ( )

   ఎ) లాభం  బి) గెలుపు  సి) ఉద్యోగం

**(ఆ) ఈ క్రింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి.**

1. చల్లని × ________
2. ________ × అభేదం
3. సమానులు × ________
4. ________ × పాత
5. జయం × ________

**(ఇ) గేయంలోని ద్విత్వాక్షర పదాలను రాయండి.**

ఉదా : తల్లి

1. ______ 4. ______
2. ______ 5. ______
3. ______

**(ఈ) గేయంలోని ప్రాస పదాలను రాయండి.**

ఉదా : వందనం - నందనం

1. ______ 4. ______
2. ______ 5. ______
3. ______

**(ఉ) తల్లిదండ్రులు, అన్నదమ్ములు వంటి మాటలను రాయండి.**

1. ______ 4. ______
2. ______ 5. ______
3. ______

**(ఊ) ఈ క్రింది పట్టికలోని పూలను గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| గు | లా | బీ | మ | బి |
| వి | తం | గే | డు | ల్వ |
| ర | వి | లి | గు | బం |
| జా | జి | చా | మం | తి |
| జి | ల్లా | మం | దా | రం |

ఉదా : బంతి

______

______

______

______

## III. ప్రశ్నావళి

**(అ) ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. పిల్లలు ఎవరికి నమస్కారం చేస్తున్నారు ?
2. పిల్లలు ఎవరిని పూజిస్తామని చెబుతున్నారు ?

3. పిల్లలు ఎలా ఉంటామంటున్నారు ?

4. "భావి పౌరులం మనం మనం " అనడం వల్ల మీకేం అర్థమైంది ?

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. "తల్లీ! భారతి!" గేయ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.
2. గేయంలో కవి "చదువులు బాగా చదివెదమమ్మా" అని అన్నాడు కదా! పిల్లలు ఎందుకు చదవాలి? చదవకపోతే ఏమౌతుంది ? మీ సొంత మాటల్లో రాయండి.

## IV. వ్యాకరణం

పిల్లలూ ! ఒకటి, రెండు తరగతుల్లో మీరు "వర్ణమాల"ను గురించి తెలుసుకున్నారు గదా!

తెలుగు భాషలోని 56 అక్షరాలను నేర్చుకొన్నారు.

"వర్ణం" అంటే ఒక్కసారి పలకడానికి వీలైన ధ్వని. "అ", "ఆ", "ఇ" మొదలైనవి వర్ణాలు.

ఒకసారి పలకడానికి వీలైన వర్ణ సముదాయాన్ని "అక్షరం" అంటారు.

ఉదా : " క" అనునది క్, అ అనే రెండు వర్ణాల సముదాయం.

"వి" అనునది వ్, ఇ అనే రెండు వర్ణాల సముదాయం.

"స్త్రీ" అనునది స్, త్, ర్, ఈ అనే నాలుగు వర్ణాల సముదాయం.

"క", "వి", "స్త్రీ" అనునవి అక్షరాలు.

కొన్ని అక్షరాలు కలిస్తే పదం అవుతుంది.

ఉదా : అమల, కాన, వందనం, హలం మొ॥నవి.

కొన్ని పదాలు కలిస్తే "వాక్యం" అవుతుంది.

ఉదా: మా బడి అంటే మాకిష్టం. అంజన్న మంచి బాలుడు.

**(అ) ఈ క్రింద కొన్ని పదాలను, వాక్యాలను రాయండి.**

పదాలు: 1. ____________ 2. ____________ 3. ____________

4. ____________ 5. ____________ 6. ____________

వాక్యాలు: 1. ________________________________

2. ________________________________

3. ________________________________

## V. ప్రాజెక్టు పని



ఏదైనా ఒక దేశభక్తి గేయాన్ని సేకరించి, చార్టుపై రాసి రాగ, భావయుక్తంగా పాడండి.